# “నాయందు మీకు సమాధానము కలుగునట్లు” (16:1-33)

ఈ లేఖన భాగంనుండి నేను ప్రసంగించడానికి ఒక వారం ముందుగా, నేను నివసిస్తున్న సమాజంలో రెండు విపత్కరమైన సంఘటనలు జరిగాయి. బేస్‌బాల్ ఆడుతూ ఉండగా ఒక పదిహేనేండ్ల బాలుని మృతి. సాయంత్రపు బేస్‌బాల్ ఆటలోని మొదటి ఇన్నింగ్స్‌లో, అతడు మంచి దెబ్బ కొట్టి తన టీమ్‌కు మొదటి పాయింట్ సాధించాడు. తరువాత, అతడు తన జట్టు వారి వద్దకు వస్తూ ఉండగా, అతడు పడి చనిపోయాడు. ఒక నిమిషములో అతడు ఆరోగ్యానికి మాదిరి పటమైయున్నట్టు కన్పించాడు, మరో నిమిషంలో అతడు చినిపోయాడు. ఆ వారంలోని రెండవ విపత్తు ముప్పై అయిదు ఏండ్ల యువతి హత్య, ఆమె పదకొండేండ్ల బాలికకు చావు దెబ్బలు. రెండు నిశ్చింతతో కూడిన మన జీవిత భ్రమలు కొద్ది దినాల్లోనే పడగొట్టబడ్డాయి – మొదటిది, ఆరోగ్యవంతులైన యువకులు మరణపు వాతనుండి భద్రంగా ఉన్నారనేది. రెండవ భ్రమ – బలాత్కారమైన నేరములనుండి మన సమాజము భద్రపరచబడింది అనేది. ఆ వారపు సంఘటనలు మమ్మును తికమకలోను దిగ్భ్రమలోను ముంచివేశాయని చెప్పనవసరం ఉండదు. యోహాను 16లోని శిష్యుల యొక్క మనస్సులు “తికమకలోను” “దిగ్భ్రమలోను” ఉన్నాయని వర్ణించడం ఆశ్చర్యంగా ఉంటుంది. బహు కష్టమైన వారానికి, యిది తగిన లేఖన బాగమైయుంది.

---

ప్రసంగించడానికి సిద్ధపడడం అనేది తరచుగా యాకోబు దేవునితో పెనుగులాడిన రాత్రిలా ఉంటుంది.[1] యబ్బోకు రేవు వద్ద యాకోబు, తన ఆలోచనలతో, తన జ్ఞాపకాలతో, తన భయాలతో, తెల్లవారువరకు దేవుని దూతతో పెనుగులాడాడు. మరు దినం సూర్యోదయము కానున్నప్పుడు, యాకోబును ఎదిరించినవాడు, తన్ను పోనిమ్మని అతనికి ఆజ్ఞాపించాడు. యాకోబు దానికి నిరాకరించి, “–నీవు నన్ను ఆశీర్వదించితేనే గాని నిన్ను పోనియ్యనని” ఆయనను నిర్బంధించాడు (ఆది. 32:26). తరచుగా ప్రసంగించడం అనేది అలాగే ఉంటుంది. కఠినమైన లేఖన భాగాలతో, కొన్ని సార్లు ఎక్కడికి వెళ్లాలో కూడా తెలియని పరిస్థితి ఏర్పడుతూ ఉంటుంది. ఏదియెలాగున్నా, ఈ పోరాటం మనలను నిరాశపరచదు; కడకు అది మనలను దీవించేవరకు దాన్ని “చేపట్టి ఉండేలా” అది మనకు బుద్ధిని పుట్టిస్తుంది.

యోహాను 16తో నా అనుభవం అట్టిదే. వారమంతా సంగ్రహపరచి, దాని సందేశాన్ని క్రమపరచాలన్న నా ప్రతి ప్రయత్నాన్ని ప్రతిఘటించినట్టు కన్పించింది. చాలా జరుగుతుంది, చాల చెప్పబడుతుంది. ఒక ఉదయాన నేను పనికి వెళ్లుతున్న మార్గంలో నాకు దీని విషయంలో జ్ఞానోదయం కలిగినట్టయ్యింది. లేఖన భాగాన్ని గూర్చి ఏ విశేష లక్షణాలు నన్ను కలతపరచాయో, అదే గుణ విశేషాలు నేటి మా పరిస్థితికి శక్తిని,

సంబంధాన్ని ప్రసాదించాయి. సంగ్రహపరచడానికి, కుదించడానికి, క్రమపరచడానికి సాధ్యపడింది. జీవితానికి కూడా అది అలాగే ఉంటుంది! యోహాను 16వ అధ్యాయం యొక్క సందేశం మనకు సరిగా సరిపోతుంది.

అధ్యాయం యొక్క సందేశాన్ని చూసే ముందు, ఈ సువార్తలో అది ఎక్కడ కన్పిస్తుందో మనం గుర్తుంచుకోవాలి. ఎక్కువగా బహిరంగ పరిచర్య జరిగించిన 12 అధ్యాయాలను వెంబడిస్తూ, 13నుండి 17వరకు ప్రభువుకును తన పన్నిద్దరు శిష్యులకును మధ్య ఇష్టాగోష్ఠి జరుగుతుంది. తన మరణం సమీపించినందున వారి విషయమైన అక్కర ఆయనకు అధికంగా ఉన్నట్టుంది. అందువలన, ఈ నాలుగు అధ్యాయాల్లోని ఉపదేశము ఆయన వారి వద్దనుండి వెళ్లిపోయే పరిస్థితికి వారిని సిద్ధపరచడానికి ఎక్కువ కేటాయించబడింది. మన పాఠ్య భాగమైన 16వ అధ్యాయం వచ్చేసరికి యూదా ప్రభువును అప్పగించడానికి లేచిపోయాడు. ఆయన "వెళ్లిపోతున్న సంగతిని" వారికి తెలియజేశాడు. రాబోయే హింసను గూర్చి ఆయన వారిని హెచ్చరించాడు.

## పరిశుద్ధాత్మను వెంబడించండి (16:5-15)

తాను వెడలిపోవుటకు సిద్ధపరచడంలో, తాను వెళ్లిపోయేది వారి మేలుకొరకేనని ప్రభువు తన శిష్యులకు సూచించాడు (16:7). నేను వెళ్లనియెడల "ఆదరణ కర్త"[2] మీ వద్దకు రాడు అని ఆయన స్పష్టంగా తెలియజేశాడు. ఆదరణ కర్త, అంటే పరిశుద్ధాత్మ వచ్చి ప్రభువైన యేసు ప్రారంభించిన పనిని కొనసాగిస్తాడు. ఆ పక్షంగా ప్రభువు యిలా అన్నాడు,

> నేను మీతో చెప్పవలసినవి ఇంకను అనేక సంగతులు కలవు గాని యిప్పుడు మీరు వాటిని సహింపలేరు. అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును; ఆయన తనంతట తానే యేమియు బోధింపక, వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును. ఆయన నా వాటిలోనివి తీసికొని మీకు తెలియజేయును గనుక నన్ను మహిమపరచును (16:12-14ఎ).

నేడు పరిశుద్ధాత్మను గూర్చిన చర్చ తరచుగా తబ్బిబ్బుగాను, విభజించునదిగాను ఉంటుంది. పరిశుద్ధాత్మను గూర్చి చెప్పవలసిన సంగతి అంతా ఈ లేఖన భాగం చెప్పకపోయినా, ఆత్మ చేసే పనిని గూర్చి అది వర్ణిస్తుంది: ప్రభువు అనుసరులను సర్వసత్యంలోనికి నడిపించడం. నేటి క్రైస్తవులకు, పరిశుద్ధాత్మ అపొస్తలులకు బయలుపరచిన "సర్వ సత్యపు" వెలుగులోనే సత్యాన్నంతా కనుగొనాలి. పరిశుద్ధాత్మ ఉద్దేశం, దృష్టిని తనవైపుకు లాగుకొనడం కాదు, గాని దేవుని కుమారుని ఘనపరచడమేనని మనం జ్ఞాపకముంచు కోవాలి. ఆత్మ యొక్క ప్రతి ఉపదేశాన్ని కూడా ఈ రెండు సత్యాలకు అనుగుణంగా ఉన్నట్టు చూచుకోవాలి.

## “భౌతికమైన బాంధవ్యాన్ని ఎదురు చూడవద్దు”

## (16:16-22)

ప్రభువు చేసిన అనేక ప్రతిపాదనలు మనం నేడు తేలికగా గ్రహింపవచ్చు, కాని ప్రభువు ఆ మాటలు పలికిన రోజుల్లో శిష్యులను బహుగా తబ్బిబ్బు చేశాయి. 16:16-22లోని పరిస్థితి అదే. రాబోయే దినాల్లో వారాయనను చూడరని ప్రభువు అన్నాడు. “మరి కొంచెము కాలమునకు” నన్ను చూచెదరని చెప్పెను (16:16, 17). క్రైస్తవులు ఎల్లప్పుడు క్రీస్తు యొక్క మరణం, సమాధి, పునరుత్థానాలను గూర్చి మాట్లాడుకొంటారు. మరియు ప్రతి ఆదివారమున వారు ప్రభురాత్రి భోజనం జరిగించేటప్పుడు, వాటిని జ్ఞాపకం చేసికొని జరిగిస్తారు. అయితే సిలువకు ముందు ఈ భావన మనస్సులోనికి రాలేదు, వచ్చే అవకాశం లేదు. ప్రభువైన యేసు అసాధ్యమైన చిక్కు సమస్యలను మాట్లాడుతున్నట్టు ఆయన శిష్యులకు వినిపించియుంటుంది.

తాను వెడలిపోయే సమయానికి ప్రభువు ఇంకా తన శిష్యులను సిద్ధపరచుతూ ఉన్నాడు. ఆ రాత్రివేళ శిష్యులు ఎంత తికమకగా ఉన్నా, మరు దినాన ఆయన సిలువ వేయబడినప్పుడు మరి యింకా తికమకగా ఉంటారన్న విషయం ప్రభువుకు తెలుసు. అందువలన, ఏమి జరుగబోతుందో అనే విషయాన్ని గూర్చి ఆయన నొక్కి చెప్పుతునే ఉన్నాడు. లోకం ఆనందించేటప్పుడు, వారు దుఃఖపడతారని; అయినా కొద్ది కాలం తరువాత వారు ఆనందించేటప్పుడు లోకం దుఃఖపడుతుందని ఆయన తెలియజేశాడు (16:20-22). ఆయన మరణం, సమాధి పునరుత్థానాలలో ఏమి జరిగిందో మనకు తెలుసు, కాని ఆ సమయమందు శిష్యులు ఈ ముఖ్యమైన సత్యాన్ని చూడలేకపోయారు.

## “నా పేరట ప్రార్థించండి” (16:23-28)

ఆయన తండ్రి యొద్దకు వెళ్లినప్పుడు, వారి స్థితి ఎలా మెరుగవుతుందో చెప్తూ ప్రభువు వారిని ఆదరించడంలో ముందుకు వెళ్లుతున్నాడు: “ఆ దినమున మీరు దేని గూర్చియు నన్ను అడుగరు; మీరు తండ్రిని నా పేరట ఏమి అడిగినను ఆయన మీకు అనుగ్రహించునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. ఇదివరకు మీరేమియు నా పేరట అడుగలేదు; మీ సంతోషము పరిపూర్ణమగునట్లు అడుగుడి, మీకు దొరకును” (16:23, 24). అది ఎలా సాధ్యమౌతుందోయన్న విషయం వారికి అర్థం కాకపోయినా, ఆయన తిరిగి పరలోకమునకు వెళ్లిపోయిన మీదట చెప్పశక్యము కానంత ఆత్మ సంబంధమైన శక్తి లోకంలోనికి పంపబడుతుందని ప్రభువు వారికి అభయమిచ్చాడు. లోక పాపముకొరకు ఆయన చిందించనైయున్న తన రక్తమును, తన స్థానాన్ని ఆక్రమించుకొనడానికి రానైయున్న పరిశుద్ధాత్మయు – ఈ రెండు బలవత్తరమైన శక్తులు లోకాన్ని దీవించనున్నాయి! సాంకేతిక భాషలో ప్రభువు వారితో మాట్లాడాడు, ఎందుకంటే, ఆ సమయంలో వారు సిద్ధపడియున్నదంతా అంతమట్టుకే. ఏదియెలాగున్నా, ఆయన ఏమి ఉద్దేశించాడో దానిని వారు త్వరలోనే “తేటగా” గ్రహించబోతారు (16:25). వారు

ఆయన నామమున ప్రార్థించినప్పుడు, జవాబు పొందుతారని ఆయన వారికి అభయమిచ్చాడు (16:26-28).

## "నాయందు విశ్వాసముంచుడి" (16:29-32)

ప్రభు చెప్పిన ఆదరణ మాటలకు శిష్యుల ప్రత్యుత్తరం ఆయన నామాన్ని ఒప్పుకొనడమే. వారు యిలా అన్నారు: "సమస్తము ఎరిగినవాడవనియు, ఎవడును నీకు ప్రశ్నవేయ నగత్యము లేదనియు, ఇప్పుడెరుగుదుము; దేవుని యొద్ద నుండి నీవు బయలుదేరి వచ్చితివని దీనివలన నమ్ముచున్నాము" (16:30). యోహాను సువార్తలో "నమ్ముచున్నాము" అనే మాట యొక్క ప్రాముఖ్యత మనం గుర్తిస్తాం. యేసు దేవుని కుమారుడైన క్రీస్తని నమ్మించడమే ఈ సువార్త యొక్క గురి (20:30, 31). అనేక విధాలుగా యోహాను "విశ్వాసమను" పదాన్ని వినియోగించాడని మనం జ్ఞాపకం చేయబడుతున్నాం. కొన్ని వచనాల్లో, చెప్పబడింది నిజమని ఒక వ్యక్తి అంగీకరించాడని అర్థమిస్తుంది. తక్కినవాటిలో, ఎవరో ఒకరు యేసును దేవుని కుమారుడని విశ్వసించారనే భావం వస్తుంది. కొన్నిసార్లయితే, యేసునందలి విశ్వాసంతో "బహిరంగంగా వెళ్లడమై"యుండగా, యింకను కొన్ని సార్లు యేసును వెంబడించడంలో "స్థిరంగా నిలిచియుండడం" అనే అర్థం కలుగుతుంది. 16:30లో తన్ను గూర్చి ప్రభువైన యేసు చెప్పుకున్న సంగతులు సత్యమైయున్నట్టును, ఆయన "దేవుని యొద్దనుండి వచ్చినట్టును" వారు నమ్మినట్టు శిష్యులు తెలిపారు.

వారి విశ్వాసపు ప్రతిపాదనను ప్రభువు సవాలు చేశాడు. తమ దృఢ నమ్మకాలపట్ల త్యాగం చేయడానికి వారింకను సిద్ధపడియుండలేదని ఆయనకు తెలుసు (16:32). వారందరు తనను విడిచి వెళ్లతారని ఆయన వారితో చెప్పాడు. ఈ సమయంలో, యోహాను సువార్తలోని యింకా వెలుపలి సంఘటనలను చూస్తూ, నేడు ఆయనయందలి మన విశ్వాసాన్ని సవాలు చేస్తున్నాడు. మనం నిజంగా నమ్ముతామా? ఆయన దేవుని కుమారుడని మనం నమ్ముతున్నట్టు చెప్తాతాం. అలా చెప్పడంలో శ్రమను ఎదుర్కోవలసి వస్తే, దానికి నిలబడతామా? యోహాను సువార్త కేవలం తన అపొస్తలుల యొక్క విశ్వాస గాథ మాత్రమే కాదు; అది మన విశ్వాస గాథ కూడా!

## "నా సమాధానమును పొందుడి" (16:33)

16వ అధ్యాయమంతా ఒక ముఖ్యమైన చర్చనీయాంశానికి వచ్చి చేరుకుందంటే అది 33వ వచనంలోని సందేశమైయుండాలి. హెచ్చరికలన్నీ, ప్రవచనాలన్నీ, వాగ్దానాలన్నీ ఒకే ఉద్దేశంతో యివ్వబడ్డాయి. తమ జీవితంలోని అత్యధికమైన శ్రమల కుదుపులో శిష్యులకు సమాధానాన్ని ప్రసాదించడమే! తమ జీవితాల్లో సంకటం లేని స్థితిని ప్రభువు తన అపొస్తలులకు వాగ్దానం చేయలేదు, కాని అట్టి సంకటమైన పరిస్థితిలో సహితం తన సమాధానం వారికి ఉండాలని ఆయన యిలా అన్నాడు: "నాయందు మీకు సమాధానము కలుగునట్లు ఈ మాటలు మీతో చెప్పుచున్నాను. లోకములో మీకు శ్రమ

కలుగును; అయినను ధైర్యము తెచ్చుకొనుడి, నేను లోకమును జయించి యున్నాననెను" (16:33). "నేను" అనే మాట యిక్కడ నొక్కి చెప్పబడింది. తరువాత ఇరవై నాల్గు గంటల్లో అనేక విధాలుగా లోకం గెలిచినట్టును చెడుగు జయించినట్టును కన్పించబోతుంది. తాను లోకాన్ని జయించినట్టు నిశ్చయంగా స్థిరపరచి, ప్రభువు వారిని దానికొరకు సిద్ధపరచాడు. "జయించియున్నాను" అనేది గ్రీకులో సంపూర్ణ క్రియా కాలమైయుండడం కూడా ప్రముఖ మైనదైయుంది. అందువలన, "నేను లోకాన్ని యిప్పటికే జయించాను, నేను జయించిన దాని యొక్క ఫలితం యిప్పటికే ఉంది" అనే భావాన్ని అది సూచిస్తుంది! మరుసటి దినంవరకు సిలువ వేయబడడం అక్షరార్థంగా జరుగకున్నప్పటికి, సమస్తము సంకల్పింప బడిన విధంగానే జరుగనున్నట్టు, త్వరలోనే జరుగబోయే సంభవాలు వారిని దీవింపనై యున్నట్టును ఆయన తన శిష్యులకు నిశ్చయంగా తెలిపాడు.

## ముగింపు

ఈ అధ్యాయపు ఆదరణ మాటలు విన్న మొదటి శతాబ్దపు శిష్యుల పరిస్థితికిని మన పరిస్థితులకును వ్యత్యాసమున్నట్టు తొలిగా గోచరించినా, నిజంగా మన లోకం అంత వ్యత్యాసమయ్యిందా? వారివలెనే మనం కూడా ఎదురు చూడని కష్టాలను అనుభవిస్తున్నాం, దేవునియందు విశ్వాసం కోల్పోయేలా శోధింపబడుతున్నాం, నమ్ముతున్నామని చెప్పుకొంటున్నామే గాని, ఒప్పుకున్న మన విశ్వాసాన్ని కాదంటున్నట్టును, తరచుగా చిందర వందరగా మారుతున్న ఈ లోకంలో సమాధానం కొరకు నిరాశలోపడి వాంఛిస్తుంటాం. తాము ఎదుర్కోబోతున్న దట్టమైన పోరాటాలను ఎదిరించి నిలిచేలా ఉండాలని ప్రభువు తన శిష్యులను కోరుకున్నాడు. రేపు మనం ఏమి ఎదుర్కొనైయున్నామో దానికి సిద్ధపడి ఉండడానికి ఆయన మాటలు తప్పక మనకు ఉపయోగపడతాయి. "సంకటాన్ని ఎదురు చూస్తూ, సిద్ధపడియుండండి," కష్టకాలంలో దేవుని సమాధానాన్ని కలిగియుండండి అనేది యోహాను 16లోని సూత్రమైయుంది.

1995 జూన్‌లో కెప్టన్ స్కాట్ ఫ్రాన్సిస్ ఓ గ్రాడీ విమానం నడుపుతుండగా శత్రువులు అతన్ని కాల్చారు. అయితే అతడు క్షేమంగా పేరాచూట్‌లో దిగాడు. అయితే అతన్ని షూట్ చేసినవారు యుద్ధ ఖైదీగా తన్ను పట్టుకొన వెదుకుతారన్న సంగతి అతనికి తెలుసు. ఎయిర్ ఫోర్స్‌లో తనకున్న కఠినమైన తర్ఫీదు అంతటిని వినియోగించుకొని ఓ గ్రాడీ శత్రు సైనికుల చేతిలో పడకుండ తప్పించుకున్నాడు చివరిగా ఆరు దినాలు నౌకాదళ సిబ్బందిచేత కాపాడబడ్డాడు. ఆ కాలంలో వర్షపు నీటిని త్రాగి అందినవాటిని తిని బ్రదికాడట. తన కష్టాన్ని గూర్చి ఇంటర్‌వ్యూ జరిగినప్పుడు, ప్రాణాన్ని కాపాడుకొనడానికి తనకు యివ్వబడిన తర్ఫీదుకు ఘనతనిచ్చాడట. ఎయిర్ ఫోర్స్ ఆపదను ఎదిరించడం నేర్పింది, గనుక అది వచ్చినప్పుడు అతడు దానికి సంసిద్ధంగా ఉన్నాడు.

జీవితంలో ఆపదలొచ్చే సంభవాలన్నింటిని గూర్చి తన శిష్యులు చితించడం నేడు యేసు కోరదు (మత్తయి 6:25–34), కాని కలత అనేది శిష్యుని జీవితపు భాగమైయున్నట్టు తెలిసికోవాలని ఆయన మనలను కోరుతున్నాడు. దీనిని మనం ఎరిగి, కలతలు కలిగి

నప్పుడు ఆత్మ సంబంధంగా మనం నశించి పోకుండునట్టు సిద్ధపడవచ్చు.

ప్రస్తుతం మనం ఏమి వినడానికి యిష్టపడమో దానిని అనేకమార్లు మనం వినవలసిన అవసరం ఉన్నట్టు ఈ అధ్యాయం సూచిస్తుంది. "ఇప్పుడు నేను ఎక్కడ ఉన్నానో దానికిని ఆ ప్రసంగం లేక బైబిలు క్లాసుకు ఏ సంబంధం లేదని జనులు కొన్ని సార్లు ఫిర్యాదు చేస్తారు." "నేడు మనం ఎక్కడ నిలిచియున్నామో దానిని గూర్చి పాఠాలు వినడం" అవసరం అనేది సత్యం. అంటే, చివరికి మనం ఎక్కడ ఉండవలసి వస్తుందో, భవిష్యత్తులో మనం ఏమి ఎదుర్కోబోతున్నామో అనేవాటి విషయం వినడం అవసరమై ఉంటుంది. 16వ అధ్యాయంలో ప్రభువు చెప్పినదానిని శిష్యులు ఆనందించి ఉండరనేది సత్యం. అయినా అది వారు వినడం అవసరమని ఆయనకు తెలుసు. అలాగే, మనం కూడా లేఖనముల యొక్క సంపూర్ణ సందేశాన్ని వినవలసియుంటుంది. అప్పుడు, పౌలు చెప్పినట్టు, మన మార్గంలో ఎదురయ్యే దేనినైనా తట్టుకొనడానికి మనం సంసిద్ధులమై ఉంటాం (2 తిమోతి 3:14-17).

నాకు యిద్దరు కుమార్తెలున్నారు, వారిలో ఒకరికి పన్నెండు సంవత్సరాలు, మరియొకరికి పద్నాలుగు సంవత్సరాలు. తండ్రిగా గడియారం గట్టి గట్టిగా మ్రోగడం ఈ దినాలలో నాకు వినిపిస్తుంది. నా పిల్లలతో ఉండే సమయం త్వరగా గతించిపోతుంది. కొద్ది సంవత్సరాలలో వారు నా యింటిని విడిచిపెట్టి పోతారని నాకు తెలుసు. ఈ సంగతిని ఎరిగినవాడనై, వారు నిజంగా సిద్ధపడినవారై ఉంటారా అని నేను తరచుగా ఆశ్చర్యపోతాను. ఈ లోకంలో సజీవంగా ఉండి జీవితంలో ఎలా గెలుపొందాలో వారికి తెలుసా? తమ్మును తాము ఎలా జాగ్రత్తగా చూచుకోవాలో వారు ఎరుగుదురా? వారి జీవితంలో ఎదురయ్యే ఏ యిరుకు గుండానైనా చొచ్చుకొంటూ పోతూ ప్రభువైన యేసునందలి వారి వారి విశ్వాసాన్ని వదలకుండా ఉంటారా? వారి భవిష్యత్తు ఎలా ఉండబోతుందో నాకు తెలియదు. అయితే జీవితంలో వారు ఏమి ఎదుర్కోబోతున్నారో తండ్రిగా నేను వారిని సిద్ధపరచానా అని ఆశ్చర్యపోతాను.

మన పాఠ్య భాగంలో, లోకంలోనికి తన బిడ్డలను పంపుతున్న తండ్రివంటి అక్కరను కలిగినవాడైయున్నట్టు విన్పిస్తాడు. "ఆదరణ కర్తను" పంపుతానని ఆయన వారికి వాగ్దానం చేశాడు. సత్యమును మన ఆత్మకు లంగరుగా ప్రసాదించాడు. అది పగలు వెంట చీకటి వస్తుందన్నంత నిశ్చయమై ఉన్నంతగా మన సంతోషం వెంట దుఃఖం వస్తుందని, మన క్షేమాన్ని కోరే తండ్రి మన ప్రార్థనలు ఆలకిస్తాడని, క్రీస్తు ప్రభువు అప్పటికే లోకాన్ని జయించాడని తెలియజేశాడు. వారు యింకా ఏమి వినవలసి యుంటుంది? మన జీవితాలకు రేపు ఏమి సంభవించినా, అది కలవరమో లేక నెమ్మదియో – మనకు శాంతి ఉంటుంది. ప్రభువైన యేసు మన భవిష్యత్తు కొరకు సమస్తం సిద్ధపరచాడు!

ఈ అధ్యాయం యొక్క స్వభావం బహు రమ్యమైన లేక మనోహరమైన క్రైస్తవ గీతంలో వ్యక్తపరచబడింది:

> ఈ అంధకార పాపపు ప్రపంచంలో శాంతి, పరిపూర్ణమైన శాంతి:
> అంతరంగంలో యేసు రక్తము శాంతిని వినిపిస్తుంది.
> అలుముకొని వస్తున్న బాధ్యతలు ఒత్తిడి చేయగా, శాంతి, పరిపూర్ణమైన శాంతి:

యేసు యొక్క చిత్తం జరిగించడం – ఇదియే విశ్రాంతి.
దుఃఖములు చుట్టు ముంచుకొస్తుండగా, శాంతి, పరిపూర్ణమైన శాంతి:
యేసు యొక్క రొమ్మున నెమ్మది గాక మరేమి ఉండదు.
ప్రేమించినవారు దూరంగా ఉండడంతో, శాంతి, పరిపూర్ణమైన శాంతి:
యేసు యొక్క కాపుదలలో వారును మనమును సురక్షితంగా ఉన్నాం.
మన భవిష్యత్తు అంతా అయోమయం, శాంతి, పరిపూర్ణమైన శాంతి:
యేసును మనమెరుగుదుము, ఆయన సింహాసనాసీనుడైయున్నాడు.
ఇది చాలును; భూలోకపు పోరాటాలు త్వరలో అంతరిస్తాయి,
యేసు మనలను పరలోకపు సౌభాగ్యానికి పిలుస్తాడు.

ఎడ్వర్డ్ హెచ్. బికర్‌స్టెత్

---

సూచనలు

[1]ఈ కథ ఆదికాండం 32:22–32ల్లో కన్పిస్తుంది. [2]The Greek Word is *parakletos,* which means “helper,” “counselor,” “comforter,” “advocate,” or “one who comes alongside to help.” Here it refers to the Holy Spirit which was poured out on the apostles on the Day of Pentecost (Acts 2) following Jesus’ resurrection and ascension.